

వేములవాడ: 22వ వార్డులో ఇంటింటా ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ ఇప్పపూల అజయ్



మార్కండేయ నగర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు గూడూరు మధు



10వ వార్డులోని ఓ ఇంట్లో కుటుంబ సభ్యులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తున్న కౌన్సిలర్ సిరిగిరి రామచందర్



12వ వార్డులో ఇంటింటా ప్రచారం చేస్తున్న నాయకుడు వెంకటేశ్వర్‌రావు

# చల్మెడకు వెల్లువెత్తుతున్న మద్దతు

- బీఆర్ఎస్‌కే ఓటేస్తామంటున్న కులసంఘాల నాయకులు
- ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు, ప్రజాప్రతినిధులు
- రామారావుపల్లెలో చల్మెడ కూతురు నిహారిక ప్రచారం



చందుర్తి: రామారావుపల్లెలో మ్యానిఫెస్టోను చూపిస్తూ ప్రచారం చేస్తున్న చల్మెడ కూతురు నిహారిక

వేములవాడ, నవంబర్ 19: వేములవాడ పురపాలక సంఘం పరిధిలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా కౌన్సిలర్లు, పార్టీ నాయకులు ఆదివారం జోరుగా ప్రచారం నిర్వహించారు. 10వ వార్డులో కౌన్సిలర్ సిరిగిరి రామచందర్ ఇంటింటా తిరుగుతూ సంక్షేమ పథకాలను వివరించారు. 22వ వార్డులో కౌన్సిలర్ ఇప్పప్పుల అజయ్ ఇంటింటా తిరుగుతూ బీఆర్ఎస్ అభ్యర్థిని ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. 12వ వార్డులో నాయకుడు తీగల వెంకటేశ్వర్‌రావు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి ఓట్లను అభ్యర్థించారు. 25వ వార్డులో నాయకుడు గూడూరు మధు బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా లక్ష్మీ నరసింహారావును గెలిపించుకొని ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి చేద్దామని కోరారు.

**కుల సంఘాలతో నేరెళ్ల జ్యోతి మమేకం**

కోనరావుపేట, నవంబర్ 19: కొలనూర్, కనగర్తితో పాటు పలు గ్రామాల్లో వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా మాజీ మావోయిస్టు, బీఆర్ఎస్ నాయకురాలు నేరెళ్ల జ్యోతి రజక కుల సంఘాలతో మమేకమయ్యారు. బీఆర్ఎస్ ద్వారానే రజకులు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతారని తెలిపారు. రజకులంతా ఏకమై కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

**మర్తనపేటలో మాజీ సర్పంచులు..**

మర్తనపేటలో వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా మాజీ సర్పంచులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ ఫలాలను ఇంటింటా వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓట్లను అభ్యర్థించారు. ఇక్కడ సర్పంచ్ వన్నమనేని వంశీకృష్ణారావు, మహిళా విభాగం మండలాధ్యక్షురాలు చీటి సంధ్య, సర్పంచ్ ఫోరం మాజీ అధ్యక్షుడు ఉప్పుల శ్రీనివాస్, మాజీ సర్పంచులు తాటకర్ల సుమలత, నామ రామారావు, నేత పన్నాల లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**రుద్రంగిలో బీఆర్ఎస్ నాయకులు..**

రుద్రంగి, నవంబర్ 19: రుద్రంగిలో జడ్పీటీసీ గట్ల మీనయ్య, బీఆర్ఎస్ నాయకులు చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ ఫథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయకులు మరిగడ్డ సతీశ్, గొళ్లెం నర్సింగ్, పూదరి శ్రీనివాస్, లావుడ్య మోహన్, కుమార్, రాజేశ్ పాల్గొన్నారు.

**తండ్రికి మద్దతుగా తనయ..**

చందుర్తి, నవంబర్ 19: వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా రామారావుపల్లెలో బీఆర్ఎస్ శ్రేణులు, చల్మెడ కూతురు నిహారిక ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకు తిరుగుతూ సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఇక్కడ సర్పంచ్ ఐల్నేని కమలాకర్‌రావు, ఉప సర్పంచ్ అడ్డగట్ల లావణ్య, బూత్ అధ్యక్షుడు సింగారపు శ్రీహరి, గ్రామాధ్యక్షుడు గొజ్జిగారి సంజీవ్, వార్డు సభ్యులు లింగంపల్లి దేవవ్వ, నాయకులు రాపెల్లి నవ్య, మొకిడి మంగ, రామగిరి వరలక్ష్మి, బైరి రేణుక, ఆనందం, శ్రీనివాస్, స్వామి ఉన్నారు.

**భారీ మెజార్టీతో గెలిపించాలి**

మేడిపల్లి, నవంబర్ 19 : వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావును భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు, ఎంపీపీ దోనకంటి ఉమాదేవి అన్నారు. మేడిపల్లి మండలం కొండాపూర్, భీమారం మండలకేంద్రంతోపాటు వెంకట్రావుపేట, దేశాయిపేట గ్రామాల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ఇంటింటికీ తిరుగుతూ సంక్షేమ పథకాలను వివరించారు. వైస్ ఎంపీపీ దొంతి శ్రీనివాస్, సర్పంచులు ద్యావనపెల్లి అభిలాశ్, చెక్కపెల్లి అరుణ, ఎంపీటీసీ పల్లి అర్జున్, సింగిల్ విండో చైర్మన్ కానుగంటి శ్రీనివాస్, రైతు బంధు సమితి జిల్లా కార్యవర్గ సభ్యుడు కాటిపెల్లి శ్రీపాల్‌రెడ్డి, మాజీ సర్పంచులు అంగడి ఆనంద్‌కుమార్, సుధవేని భూమేశ్‌గౌడ్, నాయకులు చెక్కపెల్లి రఘు, ముక్కెర గంగాధర్, నాంచారి రాజేందర్, జంగిలి నరేశ్, దురిశెట్టి లక్ష్మణ్‌కుమార్, ఎండీ రాజబోస్, స్వామి, నర్సయ్య, ఆసన్న, గట్టరావు, శంకర్, ధర్మయ్య పాల్గొన్నారు.

**ఇంటింటా ప్రచారంలో ఎంపీపీ రేవతి**

కథలాపూర్, నవంబర్ 19: గంభీర్‌పూర్‌లో ఆదివారం ఎంపీపీ జవ్వాజి రేవతి ఇంటింటా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ పోతు సింధూజ, రాజశేఖర్, ఉప సర్పంచ్ జవ్వాజి శ్రీనివాస్, ఎన్నమనేని సాగర్‌రావు, కాల్వ సత్యనారాయణ, తుర్తి దేవేందర్, పబ్బ శ్రీధర్, ఓలెపు మారుతి, మ్యాదరి వెంకటేశ్ పాల్గొన్నారు.



కోనరావుపేట: కొలనూర్‌లో చల్మెడకు ఓటేయాలని రజకులను అభ్యర్థిస్తున్న నేరెళ్ల జ్యోతి



కోనరావుపేట: మర్తనపేటలో చల్మెడకు మద్దతుగా ప్రచారం చేస్తున్న మాజీ సర్పంచులు, నేతలు



రుద్రంగి: చల్మెడకు మద్దతుగా ఓటు అభ్యర్థిస్తున్న జడ్పీటీసీ, బీఆర్ఎస్ నాయకులు



కథలాపూర్: గంభీర్‌పూర్‌లో కారుగుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న ఎంపీపీ రేవతి, నాయకులు

# బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు
- బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం

వేములవాడ టౌన్, నవంబర్ 19 : వేములవాడ పట్టణంలోని బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు హామీ ఇచ్చారు. ఆదివారం వేములవాడ పట్టణంలో బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో చల్మెడ పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రా పాలనలో వివక్షకు గురైన బ్రాహ్మణ కుటుంబాలకు అండగా నిలిచే క్రమంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం బ్రాహ్మణ పరిషత్ ఏర్పాటు చేసి వారి సంక్షేమానికి కృషిచేస్తున్నదని చెప్పారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో అందరితో సమానంగా బ్రాహ్మణ కుటుంబాలకు రుణాలు ఇచ్చారన్నారు. ఇప్పటికే వేములవాడ పట్టణంలో బ్రాహ్మణ సంక్షేమపరిషత్ ద్వారా 25 మంది లబ్ధిదారులకు రుణాలు మంజూరయ్యాయని గుర్తు చేశారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపిస్తే పట్టణంలోని బ్రాహ్మణ కుటుంబాల సమస్యలన్నీ పరిష్కరించడంతోపాటు రాజన్న ఆలయ అభివృద్ధికి తోడ్పాటునందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు డాక్టర్ మామిడిపెల్లి రాజన్న, కృష్ణమూర్తి, ఈశ్వరగారి రమణ, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ డైరెక్టర్ సంకేపల్లి సుమలతా-సుధాకర్‌శర్మ, నాగేంద్రశర్మ, తల్లం రాజు, చర్లపల్లి రామకృష్ణ, డక్కన్నగారి సురేందర్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు